జన్మ భూమి

రాయప్రోలు వేంకట సుబ్బారావు

ఏ దేశమేగినా, ఎందు కాలిడినా
ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనినా
పొగడరా! నీతల్లి భూమి భారతిని
నిలుపరా! నీ జాతి నిండుగౌరవము

ఏపూర్వ పుణ్యమో, ఏ యోగబలమో
జనియించినాడ వీస్వర్గఖండమున
ఏ మంచిపూవులన్ ప్రేమించినావో
నిను మోచె నీతల్లి కనకగర్భమున

లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేరురా మనవంటి పౌరు లింకెందు
సూర్యుని వెలుతురుల్ సోకునందాక
ఓడలజెండాలు ఆడునందాక -

అందాకగల యీ యనంతభూతలిని
మనభూమివంటి చల్లని తల్లి లేదు
పాడరా! నీ తెనుగుబాలగీతములు
పాడరా! నీవీరభావభారతం

తమ తపస్సులు ఋషులు ధారపోయంగ
శౌర్యహారము రాజచంద్రు లర్పింప
భావసూత్రము కవిప్రభువు లల్లంగ
రాగదుగ్ధము భక్తరత్నముల్ పిదుక

(Continued on next page)

దిక్కులకెగదన్ను తేజమ్ము వెలుగ
రాళ్ళ తేనియలూరు రాగాలు సాగ
జగములనూగించు మగతనం బెగయ
సౌందర్య మెగబోయు సాహిత్యమలర

వెలిగిన దీదివ్యవిశ్వంబు పుత్ర!
దీపించే నీపుణ్యదేశంబు పుత్ర!
పొలముల రత్నాలు మొలిచెరా యిచట
వార్తిలో ముత్యాలు పండెరా యిచట

ప్రుధివి దివ్యౌషధుల్ పిదికెరా మనకు
కానల కస్తూరి కాచెరా మనకు
అవమానమేలరా, అనుమానమేల
భారతీయుడనంచు భక్తితో పాడ

(From the poetry anthology -ఆంధ్రావళి)
(Reprinted in 'Telugu kaavyamaala',
Sahitya Academy, New Delhi, 1986)

source: Sri Jampala on SCIT